ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం 21-3-1965

కీచక వధ ఘట్టం: తిక్కన చిత్రీకరణ

మహాభారతమునందలి విరాటపర్వ మునగల కీచకవధ వృత్తాంత మును మనము ప్రత్యేక ప్రబంధముగ పఠింపవచ్చును. దీనికి కళాధాయకుడు భీముడు, ప్రతినాయకుడు కీచకుడు. ప్రధాన రసమువీరము. ప్రభావోద్యాన విరామ మాస్యాస్యమగు దివర్ణనములు, యశా యోగ్యంబులగ నిలుచున్నవి. మల్లయుద్ధము, ప్రతినాయక పతనము నాయికా నాయకుల మనోరథ సంపూర్తియుతకు శుభాంతము కూర్చుచున్నవి.

ఇందు భీమసేనుని ఉత్తమ నాయకునిగా తిక్కనార్యుడు చిత్రించెను. కీచక వధానంతరము ద్రౌపది ముఖముగ "నీ యుత్తమ నాయకత్వ మెఱగినను గొనియాడ వేనెంతదాన" యన పలికించినాడు. భీమసేనుడు సహజముగా ఉద్వేగవంతుడు. అయినను అన్నయగు ధర్మరాజు కనుసన్నల మెలగు పరమవిధేయుడు, ఈతని బలముపకు, క్రోధమునకు తోడి వినయ సంపత్తి లేనిచో నీతని నానగల సమర్థు లెవరు? ద్రౌపదిని కీచకుడు విరాటుని సమక్షమునకే పరిభవించుటను భీమసేను గనినాడు. ఉప్పతిల్లిన కోపముతో విరటుని కీచకుని ఒక్కపెట్టున సుగ్గుగానింప వలసినదే. ధర్మరాజు అవ్యాపదేశముగ "ఎలాంటెక్కడ జూచె నొంటెడనన్వేయ్య జ్ఞానమల్ పుట్టవే" అని ప్రబోధించుటతో తన క్రోధము చూపు సమయ ముదిగాదని గుర్తించెను. ఆవేశముతో పాటు భీమసేనునకు గలశాత్రృక్తియు నధికమే. ద్రౌపది ధర్మరాజు నుపేక్షయే తనకు పరిభవ కారణమని చెప్పినపుడు భీమసేనుడు ధర్మరాజు పక్షము వహించి "పత్యవ్రతని మ్రుండగు యుధిష్ఠి నుండు పోగడ్తకుండగూడు గాని దూలవర్తుండు కాడని సమర్థించెను.

భీమునకు యుద్ధమన్న ప్రీతి, కీచకునితో యుద్ధముచేయుటం కాతడెవ్వ వరి సహాయమును కోరలేదు. అందువలనే ద్రౌపది "మనవారిలోనొక్కని నైన బలువనుశ్చాహంబు సేసిన సాహసంబు"ను ప్రవచించినది.

ద్రౌపది యక్కజమైన చెల్వము గలది. ద్రౌపదీ రూపమను సురిదగిలి కీచకుని హృదయమలోను మృగము వెత నొందినది. విరటుని యంతఃపురములో సైరంధ్రిగానున్న ద్రౌపది యొక్క "సూపిన చందము" గూడ కీచకుని వివేక విహీనునిగా నొనరించి రాగసాగరపూర నిర్మగ్నుని చేసినది. మదన వికారము నొందిన కీచకునితో వ్యవహరించుటలో ద్రౌపది యవ్యవహారమామ్య మగు చేర్పును చూపినది. "పరిభవ వికారంబుదో, పకుండ దన్నుంచావయు పశమించుకొని వేగిరపాటెందక వెరపుతోడన తప్పించు కొనవలయు పనిదలచినది. కీచకుని మొదట "అన్నా"యని సంబోధించినది పజ్ఞనుల కాడుబుట్టువులతోడ నీవును బుట్టినాడవట్లు గాక యహీనవంశాభి జాతవై ప్రతిపతనగు నన్ను నడుగ దగుదే" అని మందలించినది. అయినను పలితము లేకపోవుపుడికి "దుర్వారోద్యమ జాహుతి కర్మమ రసాపోక ప్రశాప స్ఫురదగ్గ్వాంద పతి వీర నిర్మథన విద్యా పారగులుగు' తన భర్తలగు గంధర్వులు యతనిమానమును ప్రాణము గొనుట తథ్యమని తెదిరించినది. మదాంధుడగు కీచకుని శాసలుకులు రుచించునా! కీచకుడు తన్నుగోరుట యందని మ్రోకులపండ్లు గోయుదలచుట వంటిది అని చెప్పినది. మునుచెడిన రావణాదుల విని యెరుగవె యెన్నడును విపేక్ష నినాహినా యని దూరినది ఇప్పట్టు ద్రౌపదిచూపిన సమయస్ఫూర్తి ప్రశంసనీయము.

కుచాలోచనతో సుశిష్ట ద్రౌపదిని కీచకుని యింటినుండి మిర్యము గొని రానియోగించినది. తనను యచటికి పంపవలదని మంచి మాటలతో వేడుకొన్నది. "పత్యధవృ తినీకడనపంపత ముచ్ బహుమానవాత్రియె తత్పరతం బరించి యుచితంపుబలుల్ దగ సేయుగాక దుష్పత్యరిధాన యోగ్య పరిశ్రమముమై అనునట్టిదానినే" అని పలికినది నిచముతలగుపనులు తనుచేయ జాలనని స్పష్టముగ చెప్పినది. అయినను హీన వంశ సంజాతయగు సుశిష్ట సుందర పేడికోలు వ్యర్థమైనది. తప్పని పరిగి కీచకునియింటికి బయలుదేరినది తన్ను గాచుటకెవరు లేరని గుర్తెరిగి ప్రత్యక్ష దైవమగు సూర్యనారాయణుని మ్రొక్కినది. "పాండుపుత్రులేమ దప్పని శెప్పి తప్పించుకొనదలచెను. "నీవు శాంతి యేర్పడగానే పాత పాతళాలకు మనంబుగలుగు చానయెని యోకమల మిత్ర కీచకుని దెన వన్నొక కీడు తెరువు పొరయకుండగ రక్షింపు' మని వేడినది కరుగార్ద్ర మనస్కుడగుచు సూర్యదేవు డొక రాక్షసుని పంపెను.

'శెబ్బులియున్న పొదరుపొచ్చు లేడి చందంబున' ద్రౌపది కీచకుని మందిరమున ప్రవేశించినది. కీచకుడు ద్రౌపదిని అనేక విధముల తనదానిగ చేసుకొన ప్రయత్నించెను. ఆమెఅతని పలుకులను పెడచెవిని పెట్టినది. ధీరగావున్న పరిభవ వికారము నడచుకొన్నది. రుచిరమణిభూషణములు, కరి తురగరథ సమతి కీచకుడు ఆశచూపెను. అయినను అతనిప్రయత్నము ఫలించలేదు పైపడి. ద్రౌపదిని పట్టుకొనెను సూర్యదేవునిచే పంపబడిన రాక్షసుని బలము తన్నావహింపగా, ద్రౌపది కీచకుని విదలించి పరుగెత్తినది. కీచకుడు వెంట బడినాడు.

దైవయోగమున విరటుడు కొలువుండెను. ద్రౌపది అచటికి పరువెత్తినది

పి. వి. పి. మృత్యుంజయరావు

సిగ్గుమాలిన కీచకుడు కూడ వచటికి వచ్చి ఆమెను పట్టుకొనెను. ద్రౌపదికి సహాయముగా పంపబడిన రాక్షసుడు కీచకుని దొల్లదేసెను. కీచకుడు వేటువడి విస్మయపడెను రాక్షసునివలన గుండికి చాయెను. ద్రౌపది పరాభవము కొలువులోనున్న పాండవులు చూచిరి. భీమసేనుడు కోపవేగమున కన్నులు నిప్పులు గక్కుచు, భయదస్ఫురణా పరిశుద్ధమూర్తి యాయెను. భీమునివారించి పక పోయిన సమయభంగమగునని గుర్తెరిగిన ధర్మజుడు అవ్యాపదేశముగ జాతనిని వారించెను.

కోపము, సమయభంగ భయమును వెనంగొన, పాండవులను యితరనిశ్శబ్దులు వలెనే చూచుచు, గంధర్వులు అయిదగురు ఊరక చూచుచుండిన ఎవరియాడువారు పరిభవముతో ప్రతుకువారని యడిగినది "విరాటునికొలువులో ధర్మజులోపభయ ముకలవాడొక్కడైనా లేదా?" అని యడిగినది. ఈప్రశ్న ధర్మరాజునకు పోయి మాటిగా తగులును ఒక పరమసాధ్విని కీచకుడట్లు చేయగా ఎవరికి కరుణకలుగుటలేదాయని ప్రశ్నించినది అధర్మమాచరించిన కీచకునిశిక్షించుట కాగను విరటుని జాధ్యత. అతడట్లు పూరకచూచుట పాడిగాదని పల్కినది

విరటుడు పేరునకు మాత్ర మే ప్రభువు మత్స్యదేశమునుపాలించుటకు కీచకుని సహాయము అత్యవసరము. దానిచే కీచకునిపై గోపింపగల సత్యమాతనికి లేదు రోషభరితనితి గంపిత మూర్తియైన "కీచకు"ని మరి కుందు వాడి యతనిని అచటనుండి పంపెను. ద్రౌపతి దుస్థితికి సభ్యులందరు పరితపించిరి. ధర్మరాజు ద్రౌపతి నుద్దేశించి "రాజు, సభ్యులు నీవుపడిన భంగపాటు చూసిరి. నీవు పలుమాటలాడ సుధేష్ణ మందిరమునకు బొమ్ము. నీపతులగు గంధర్వులు అదనుకాకపోవుటచే కోపింపక పోవుదురు. నాధులను నిందింపకుము" అయినను ద్రౌపతి యచట నుండి కదలలేదు అంతట ధర్మరాజు "పలుపోకలలోపుచు విచ్చలవిడి నాట్యంబు చూపుదాన్ను నిచటం పతుల గుఱువచందము రొలగగ నిటునికి దగునె తోయజవదనా?" అని పల్కినాడు.

కీచకుని చేతిలో పరాభవము చెంది వంతనొందుచున్న ద్రౌపతికి యీ మాటలు పుండుపై కారమురాసినట్లాయెను. ద్రౌపతి వెంటనే చురకతగిలించినది. "నా వల్లభుడు నటుడు. అందువలన నాకు నాట్యము పరిచితము నాభర్త నటుడేగాక జూదగాడు జూదగాని భార్యకు గొప్పతనమెక్కడిది?" అని దెప్పిపొడచినియట్లు వాసినది. ఎంతటి పరాభవమును సైతము భరించి తమరహస్యభంగము కాకుండచేసిన ద్రౌపతి ధీరత్వము ప్రశంసార్హమైనది

ప్రతినాయకుడగు కీచకుడు మాపాపి మాని. నానా భరణ ధరణశీలుండు దుర్విదగ్ధుడు. బలగర్వితుడు. సైరంధ్రిని చూచినంతనే నాతనార్తితు డాయెను. మాసిసచందముగల ద్రౌపతి యాతని మదూరూపవతిగా కన్పించినది. తమ హీన వంశాభిజాతనని చెప్పి ద్రౌపతి శెప్పి తప్పించుకొనదలచెను. "నీవు పతులు మరమ్మతులుచేశారు, కొత్త పంస్థలను ప్రారంభించారు.

1947-48 లో ఈ ప్రాంతంలో ఒక కళాశాల ఆరు ఉన్నత పాఠశాలలు, 13 మిడిల్ స్కూళ్ళు, 278 ప్రైయిమరీపాఠశాలలు పనిచేస్తున్నాయి కళాశాలలో 60మంది, ఉన్నత పాఠశాలలలో 3705 మంది, మిడిల్ స్కూళ్ళలో 1306 మంది. ప్రైయిమరీ పాఠశాలలో 25,400 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు ప్రస్తుతం మణిపూర్ లో మూడు కళాశాలలు, 63 ఉన్నత పాఠశాలలు, 62 జూనియర్ ఉన్నత పాఠశాలలు, 308 మిడిల్ హైస్కూళ్ళు, 648 ప్రైయిమరీ పాఠశాలలు, 2086 లోయర్ ప్రైయిమరీ పాఠశాలలుపని స్తున్నాయి.

ఈనాడు మణిపూర్ లో ఒకటిన్నర లక్షలకు పైగా బాలలు పాఠశాలలకు హాజరవుతున్నారు.

రాష్ట్ర అధికారులు ప్రత్యేకంగా ప్రీ మెట్రిక్ విద్యా సహాయ వేతనాలను (స్టయిపండు) యేర్పాటు కారు.881 మంది షెడ్యూల్డు కులాల విద్యార్థులకు 6804మంది షెడ్యూల్డు జాతుల విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు

ఈమూడు కళాశాలలే గాకుండా. ఈ రాష్ట్రంలో వ్యాయశాస్త్రవిద్యాబోధన కళాశాల, ఒకటి, మణిపూర్ నృత్య కళాశాల ఒకటి. ప్రాతిపదిక శిక్షణ కళాశాల ఒకటి పనిచేస్తున్నాయి.

సాంకేతిక విద్యారంగం విషయంలో పారిశ్రామిక శిక్షణ సంస్థ నొకదాన్ని 1959లో అదింజతిలో ప్రారంభించారు. పశ్చే. డాఫ్ మన్ మిప్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ మెకానికల్ ఇంజనీరింగ్ ఫిట్టింగ్, వడ్రంగం, టైపోగ్రఫీ (సంజ్ఞా లిపి)లో సాంకేతిక శిక్షణ సంస్థలో శిక్షణ యిస్తారు.

ఈ రాష్ట్రంలో బాలికల విద్యాభివృద్ధికై యేర్పాటుచేసిన వథకం క్రింద 290 మంది స్కూల్ మదర్స్ ను నియమించారు. 1961-62 లో అందరికన్న ఎక్కువ రోజులు పాఠశాలకు హాజరైన విద్యార్థినులకు 240 విద్యా సౌకర్యవేతనాలు (స్కాలర్ షిప్స్) బహూకరించారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన తరువాత విద్యాబోధనా వృత్తిని స్వీకరించినట్టి ఉన్నత తరగతులకు చెందిన 40 మంది విద్యార్థినులకుగూడా విద్యా సహాయ వేతనాలనిచ్చారు.

తృతీయ ప్రణాళిక క్రింద యేర్పాట్లు

తృతీయ ప్రణాళికాకాలంలో, ప్రైయిమరీ స్థాయిలో అగణనంగా మరో 30 000 మంది పిల్లలకు విద్యా సౌకర్యాలుకలిగించాలి తలంచారు ఇందుకై రూ 40 లక్షలు కేటాయించారు ఇంతే గాకుండా ఈ స్థాయిలో బాలికల విద్యకై రూ. 71,000లు. కొత్తగా బేసిక్ స్కూళ్ళు మిడిల్ స్కూళ్ళు తెరవటానికి రూ. 9.31 లక్షలు, ప్రైయిమరీ పాఠశాలలను "బేసిక్" పద్ధతిలోకి మార్చడానికి లక్ష రూపాయలు. ప్రస్తుతమున్న శిక్షణ సౌకర్యాలను అభివృద్ధి పరచటానికి రూ 5 లక్షలు ఖర్చుచేస్తారు

ఇక సెకండరీ విద్యాస్థాయిలో 15 ఉన్నత పాఠశాలలను హయ్యర్ సెకండరీ స్కూళ్ళుగానూ, ఒక స్కూలును జనరల్ కార్య ప్రయోజక పాఠశాలగానూ మార్చటానికి రూ 19.80 లక్షలు సమకూర్చారు. ఇంతేగాక, సెకండరీ స్కూళ్ళలో విజ్ఞానశాస్త్ర బోధనకు, ప్రవేశపెట్టటానికి రూ 11.70 లక్షలు, లైబ్రరీ పుస్తకాలు కొనటానికి రూ 5 50 లక్షలు, ఆటస్థలాలకై రూ 0 5 లక్షలు విద్యా సహాయ వేతనాలు, విద్యాసౌకర్య వేతనాలను మంజూరు చేయటానికై రూ 1 62 లక్షలు ప్రత్యేకించారు.

ప్రభుత్వ సి. ఎం కళాశాలను అభివృద్ధి పరచటానికి రూ 3 25 లక్షలు ఖర్చుచేయాలని, బాలికల విద్యాభివృద్ధికై ఒకలక్ష రూపాయలు కేటాయించాలని తలంచారు.

జిల్లా పుస్తకభాండాగారాల అభివృద్ధి శాఖల పుస్తక భాండాగారార్థి ప్రదర్శనశాల, జాతీయ విద్యాంసైనిక దళాల అభివృద్ధి హిందీ పాఠశాలలు, సంస్కృతి పరిషత్తులకు గ్రాంటు రూపంలో ఆర్థిక సహాయం మొదలైన పథకాలను గూడా తృతీయ ప్రణాళికలో చేర్చారు.



గంటకు రెండువేల మైళ్ళను మించిన వేగంతో వెళ్లే బి- 70 సూపర్ సానిక్ బాంబర్ విమానం. ప్రపంచంలో ఇదివరకు డిజైన్ చేయబడిన విమానాలలో కెల్లా ఇదే భారీదని భావిస్తున్నారు.

"జీవితమే ఒక నాటక రంగం"

అర్ధరాత్రి, వేదనలను, ఆవేదనలను మరచి నిశ్చింతగా నిద్రపోతున్నది పజానీకం. ఆకాశంలో నక్షత్రరాజులు అక్కడక్కడ మిణుకుమిణుకుమనిఅంటు న్నాయి గుండెలపై చేతులనుంచుకుని నిద్రపోతున్నాడు పాణి అతని పొత్తి కడుపువరకూ శాళీరు శాలువా కప్పబడి వుంది. ఆశాలువా అతను వదిలే ఉచ్ఛ్వాసనిశ్వాసాలకు క్రిందకూ మీదకూ ఊయలవలె కదలుతున్నది. పాణికి చేరువలో వాణి కూర్చొనిఉంది. ఆమె కనులలో పలుచగా ప్రవహించేనీటి ధారలు కనబడుతున్నాయి.

తటవర్తి కృష్ణవేణి

ఉక్కిళ్ళపడ్డాడు పాణి లేచాడు.

ఎదురుగా వెల వెల లాడుతూ విషాదంగా కూర్చున్న వాణినిచూసి నివ్వెరపోయాడు.

కొద్దిక్షణాల కాలం పడివున్నాడు పాణి నెమ్మదిగాలేచి లేబులు మీదవున్న వాచీని చూశాడు

పంన్నెండు గంటలకు రెండు నిముషాలు తక్కువ వుంది. సిగరెట్టు వెలిగించి, గట్టిగా ఒక దమ్ముపట్టి, వాణి కేసి చూశాడు.

పదోతెప్పాలనే కాంక్ష. ఆత్రుతవాణి కళ్ళల్లో స్పష్టంగా కనబడుతున్నది ఒకసారి నీటి తెరలగుండా అతని వంక చూసింది వాణి "వాణీ! నీకేమైనా మతి పోయిందా? వేళగాని యీ అర్ధరాత్రి నీవిలా రావటం అత్యయ్యగాని మామయ్యగాని చూస్తే ఇంకేమైనా పుంచా! ఏమిటి సిసాహసం? యిలా రావటం నాకేం నచ్చలేదు. వెంటనే ఇక్కడనుంచి బయటపడు" కోపంగా అన్నాడు పాణి. అతనిలో కోపం కంటే భయం అధికంగా వుంది.

"బావా! నీ అందోళన నాకు తెలుసు కాని వేరే గత్యంతరం లేకపోవుటచే యీ సాహసం చేయక తప్పలేదు. నన్ను మన్నించు పగలు నీతో మాట్లాడె అవకాశం ఏమాత్రో పోయిందనే విషయం నీకు కూడా తెలుసు. అమ్మా, బావా నాకు సంబంధాలు చెడుకుతున్నారు. నిన్నుతప్ప వేరే మరెవ్వరినీ పెళ్ళి చేసుకోనని ఖచ్చితంగా చెప్పాను. చెబిటి వాని చెవిలో శంఖు పూరినట్లయింది."

కొద్దిసేపు పాణికేసి చూసి. తిరిగి మాట్లాడ సాగిందామె "ఇంటి పంగతులు చూస్తూనే ఏం తెలియనట్లుగా మౌనంగా వుండటం న్యాయంగావుందా నీకు. నీ వాణి గాధలోని బాధను అర్థంచేసుకుని నీపాదాల దగ్గర కూర్చ్చోటుయివ్వు బావా ఎన్నో కలలు కన్న నేను. యీరోజు పెద్దల ఆశయాలమధ్య అణగారి పోవలసిందేనా

కథానిక

నాశరీరాన్ని జాకే అర్హత నీకు ఒక్కడికేవుంది. దైవం సానుకూలపడకపోతే యీ వాణి అంతరించి పోతుంది ఇది నిజం"

పన్నిరకంతంలో ఒక్కొక్కవాక్యమే ఆగి ఆగి పలుకుతూ నెమ్మదిగా అంది వాణి.

వాణి పలికే ప్రతీపలుకు, ములుకులా అతని హృదయాన్ని గాయపరచినాయి శాంతంగా ఆలోచించాడు.

వాణి మేనమామ కొడుకే పాణి చిన్నతనంనుండి కలసిమెలసి తిరుగాడ సాగారు. యుక్తవయస్సు వచ్చేవరికి ఒకరి నొకరు అర్థం చేసుకున్నారు పాణి తల్లి దండ్రులు చని పోవడంవలన పిళ్ళింట్లో వుండవలసి వచ్చింది. చదువుకున్నిరీ తక్కువైనా పది మందిలో పరువుగా బ్రతికే విధానం తెలుసు ఎందుకూ పనికిరానివాడుపాణిఅని అతని ప్రాయపడ్డారు పాణి తలి దండ్రులు ఆటువంటి ఆశలువుంటే ప్రయత్నించి వేసుకోమని ముందుగా హెచ్చరించారు వాణిని. ఎంతో ఇదిగా ప్రేమించాడు. కాని పెద్దల శాసనాలనడుమ అతని ఆశలు పూర్తిగా హరించి పోయాయి.

వాణినికూడాశాసించారు పాణినికన్నె తైయినా చూడరాదన్నారు. వాణిని పొరపాటుగా ఎప్పుడు అయినా చూడటం తటస్థిస్తే ఆ రోజు ఆ ఇంట్లో "పెద్ద యుద్ధకాండే" జరిగేది సునంద వాణికి స్వయానా అక్కయ్య, సునందకుఇరవై ఇరవై రెండేళ్ళవుంటాయి. తెల్లగులాబీలా మెరిసేముఖం. పలుచటి పెదవులు తరుచుగా తలవెంటుకలు ఆమె నుదుటి మీద నృత్యం చేస్తుంటాయి.

చిన్నచిన్న కళ్ళూ—అల్లరిగా ఆటు ఇటూ ఆడేకనుగుడ్లు. వాణి సునందకంటే రెండేండ్లు చిన్నది సునందకంటే అందమైనది శాంతంగామాటాడుతుంది కానివి నేవారికిఆనందంగద్దించి మాటాడుతున్నట్లు అనిపిస్తుంది చీలుబుటుకోవాలనే కోరిక ఎక్కువ ఆమెకు "సింగారం యింకా లంగాలలోనే వుండగా చీరెలుకావాలా"అని పాణి తరుచుగా దెప్పేవాడు.

"వాణీ! నిన్ను వదలుకోలేను ధైర్యంగా నిలబడి నా వాణిని నానుండి వేరు చేయలేరు అని చెప్పే శక్తిలేదు పెద్దలమాటను ఎదురించగల అర్హత నాకు లేదు. నావంటి ధైర్యహీనుడికి భగవంతుడు ఎందుకు స్వప్నిస్తాడో ఆడపిల్లవలే గుడ్లనీరు కుక్కుకుంటూ పలికాడు "బావా! నిన్ను నీవు నిందించుకుని బాధ పడకు. నా అదృష్ట మింతే నని అనుకుంటాను ఈ జన్మలో విడదీసిన భగవంతుడు మరో జన్మలోనైనా కలుపుతాడని అనుకుంటాను. అని లేచి వెళ్ళబోయే వాణి బావా! నేనొక ఆలోచన చెప్పనా మిలమిల మెరసే కనులతో అంది.

ఆనందంగా పాణి "ఏమిటన్నట్టు"గా

(మిగతా 4వ పేజీలో)

ధారావాహిక:-

మహాసాధ్వి

వానా జోరుగా కురుస్తూంది, గాలి విపరీతంగా వీస్తూంది. టెలిఫోనుతీగలు తెగిపోతున్నాయి. కొమ్మలు విరిగిపోతున్నాయి. పెద్ద పెద్దచెట్లు పయితం విరుచుకపడుతున్నాయి. నింగి నేలంతా ఫెళ ఫెళ మనే శబ్దాలు చెవుల్ని గింగురు మనిపిస్తున్నాయి చిన్నచిన్న రైలు పేట్ల మన్ల మెడ్లపై ని సిమెంటు రేకులు లేచి పోతున్నాయి.

ఇదేం పట్టనట్లు విజయవాడనుండి హౌరా ఎక్స్ ప్రెస్ బండి పోతూనేవుంది చీకటి.....కళ్ళు పొడుచుకున్నా కానరాని చీకటి. చావనున్నవారు. కూలిపోతున్న విచ్చుకగూళ్ళు. అరుపులు.... పడిన చెట్లలో చిక్కుకున్న లేదూడలు ....అలాపాలు. సమస్త భీభత్సవాతావరణంలో కలిసిపోయినతీరు. భయంకరం భూదేవి వక్షంపై విచ్చలవిడిగా నాట్యం చేస్తున్న యమయం.

ప్రకృతి గత విషాదానికి మించిన భాధాన్ని రుక్మిణమ్మ మోమాశిక్తున్నది. సెకండ్ క్లాస్ కంపార్టు మెంటు లో ఓమూల ఒదిగి కూర్చుంది ఒళ్ళో పదిన్నర పసికందు. ఒంటరిగా, తుఫానులో తన తొలిచూలు ప్రమీలను చూడటానికి పోతూంది కన్నకడుపు....హౌరా వరణాన్ని అధిగమించిన ఆవేదన.

ఎక్స్ ప్రెస్ ప్రతిస్టేషన్ లో ఆగుతూ పోతున్నది. రాబోయే స్టేషన్ మాస్టర్

"మహేష్"

వార్త అందితేనే బండి కదులున్నది బయలుదేరిన బండిఎక్కడ ఆగిపోతుందో ప్రయాణీకులు కూడా తెలియదు రుక్మిణమ్మ గుండె వేడుదలంలో నిల్చిపోతుందో ఆమెకే తెలియదు. బండి వెళ్తుందనే ఆశ మాత్రముంది ప్రయాణీకులకు వేదనలో, ప్రమాదం జరుగుతుందో అనే భయంకూడా వుంది కాలామందికి ఆ బండికి రెండు మిలిటరీ కంపార్టుమెంటులు తగిలించారట అని తప్పనిసరిగా హౌరాచేరాలట- అని ప్రయాణీకుల తర్జన భర్జన. మిలిటరీ వెళ్ళాల్సి వుంటేనేం, వాగులు డొంకలుకలిస్తేనేం బండిమాత్రం ఏలూరు చేరుకుంటేచాలని రుక్మిణమ్మ దేవుళ్ళను మ్రొక్కుకుంటుంది అపాయసీతిలోవున్న బిడ్డను కళ్ళతో చూసుకొనే ఆపరు కల్గుతుందని ఆశ.

బండి పోతూన్నది ఆమెకు కలవరం. మగత తెరలు భాధల పానీయాల్ని మింగిన హృదయం. బయలుదేరేముందు వచ్చిన టెలిగ్రాం అకస్మాత్తుగా కోపం యిచ్చిపుచ్చుకొన్న ఫలితంగా పుట్టిన గ్లానికలవాలు, ఆమెను క్షోభ పెడుతున్నాయి

రుక్మిణమ్మ మధ్యమధ్యలో అపస్మారస్థితి పొందుతూంది అల్లారుముద్దుగా పెంచుకొన్న ముద్దులకూతురు కిషోరగ వ్యక్తుల విషయుక్తులలో పొందిన అధ్వాన్నస్థితికి తపించుతూంది. క్రోధం, మమత ఆమె హృదయాన్ని చితవధ చేస్తూన్నాయి. ఆడపిల్లల్ని యిచ్చిన వారందరి బ్రతుకు యిలా అన్యాయాలకు గురౌతుందా! తమ తమ కర్మం కాకపోతేనని మరో వేదన. తన పిల్లకు పెండ్లి తరువాతజరిగిన బాధలన్నిటిని నెమరేసుకుంటూ నీట్లూళ్ళు విడుస్తూన్నది. శోకవర్షంతో కన్నీటి బిందువులు జారిపోయి ఒడిలోని పసికందుపై పడుతున్నాయి బయట ఈదర గాలి హోరు అవుతూనేవుంది వర్షం విచ్చలవిడిగా వస్తూనేవుంది వీటన్నిటి మధ్య సతమౌతూనేవుంది ఆపసికందు లోకం తెలియని ఆచిన్నిమూగమనస్సు....ఇదేం పట్టలేదు రుక్మిణమ్మకు తనదిగులు తన ఊహలు తన ఆశలు....

అవాహగా వున్న మూర్తిని తన బిడ్డతోపాటు పెంచి పెద్దచేసి "కుండపార్శ్వు" వివాహంవల్ల, అత్తవారితో అనుసంధానాలు కలిపినవివాహం సంసారంలో అశాంతి లేచినతీరు రుక్మిణమ్మ కళ్ళ ముందర తెరమీద బొమ్మల్లా కన్పిస్తున్నాయి నిముష నిముషానికి ఆవేదన అధికమిస్తూంది

ఇంకాపాల్లు చిన్న పేపన్లు రాటితో ఏటూరువస్తుందని ఎవరో అంటున్నారు ఆ మాటలు రుక్మిణమ్మకు ఆశాకిరణాలు కల్గించాయి. అయినా స్పృహ లేని స్థితి ....ఆవేదనమైన పరిస్థితి....

* * *

"అమ్మా!" అంది ప్రమీల. రోదించి. కన్నీరు శాలువ కట్టిన అంతరం పొందిన ముఖస్థితిలో అనంతృప్తిని నిస్పృహను బయల్పరుస్తున్నట్లు కన్పడింది రుక్మిణమ్మకు. ఆ విషాదవదనంలో అనిర్వచనీయమైన శాంతి, లోతు లెరుగని బాధలు మిశ్రమమై యున్నాయి. ఆబిడ్డ రూపునకు ఆమె కడుపు చెరువై ఆవేదన పెకిలి రాక కళ్ళజ్వలతను పొందింది.

"అయిపోయిందమ్మా! అంతా అయిపోయింది. మీలోకపు పని తీరిపోయింది. ఈవలిగట్టుకు చేరుకున్నాను. బాగుండెలు గాయాలుచేసేందుకు, మీరు తల వంపులు పొందేందుకు, నాఆత్తవారు బాధలుపెట్టేందుకు. ధర్మం. ప్రేమమధ్యనేను గిజగిజకొట్టుకోవేందులకుయిక అవకాశాల్లేవు మీమధ్య వదిలే పసికందు నాని ఉత్తర ప్రత్యుత్తరాలకు శాపు లేదు. నాకు మీలోకపు మాటలు వినబడవు.

"మూర్తి అన్నయ్య కటువుగా కన్పించే విధం. వదిన వెంకమ్మ ఆస్తి కోసం అధికారం చెలాయించే అస్కారాలిక లేవు అన్నమాట ప్రకారం నాన్న ఆస్తి యిస్తానన్నవిషయం నాకు తెలుసు. ఆస్తికోసమని మూర్తి ఆత్తమామలతో కలవడం అసభ్యమని నాన్న అన్న మాటల్లోనిజంలేకపోలేదు. తతిమ్మాపిల్లలతో యిస్తానన్న వాగ్దానంలో అధర్మం లేదు కాని వారి ఎత్తుగడలు దెబ్బతిన్నాయ్ పతితం పట్టదల. నన్ను అడ్డు పేమకొని కాకపోకలు స్తంభింపచేసారు. బిడ్డలుగలమీరు దాపహమ్మలే, వారి భవిష్యత్తేం కావాలి? లోకానికిది తెలియదు. గుర్తుణలో నేను నలిగిపోయాను నా తలవాత్ర తప్ప.

"పోయినపారి విజయవాడ మనయింటికి వచ్చినప్పుడు అదే కడపారికాళగదా! పెరిగి పోయినకతల పరిణామంగా. నేనక్కడవుండగా మావారు సహాంచరాని ఉత్తరాలు వ్రాసారు. నేనచ్చటినుండి అకస్మాత్తుగా వచ్చిన విషయం అందరికి తెలుసు

"శుకవారంనాడు నేను తలంటుపోసుకొని వరండాలో తల చిక్కుతీసుకొనేవేళ. మావారు గుర్రపుబండిలో వచ్చి నన్ను బయలుదేరి రమ్మని పిల్వడం, ఫలితంగా మీ మనుషులు విరిగిపోవడం జరిగిందని నాకు తెలుసు అదాదే వదులుకున్నాను మీమీద ఆశల్ని.

"అగ్గికి గుగ్గిలం కలసినట్లు, ఆ తొందరలో హానగలు, నాకు వారు వ్రాసిన ఉత్తరాలు మర్చిపోయాను. మీకు ఉత్తరాలు కోపాన్ని, కర్కశత్వాన్ని కలిగించాయనికూడా తెలుసు. మీరువన్ను లోకనహజమైన ప్రేమగా చూశారు. ఒక్కంటి కొడలుగా చూడలేదను కొన్నాను. ఉన్న ద్వేషాన్నిమరా మింగుకొని, లాంఛనప్రాయంగా కాకపోకలు జరిగితేనే పొమ్ముల పంపుతామన్నప్పుడు నాకెంతో సంతోషం కల్గింది. కాని భయపెట్టి పనులు గడుపుకోవాలన్న మావారి వైపమ్యం రెచ్చిపోయింది. నాహృదయం ఆటవస్తువైంది.

"నాకు కావలసిన నిత్యావసరాలు మంచిగానే గడిచాయి కాని చెల్లెలుకు ఆస్తిని అపారించిపెట్టాలని నగలుపంపాలనే మిషతో నాహృదయం గాయాలకు గురైంది

మేం మాన్ ఖండ్ బదలీ అయ్యాం. కొత్తవాతావరణం చక్కని ప్రకృతి. శాంతికోసం తపించే నాకు ప్రకృతి మాత శాంతిని ప్రసాదిస్తుందనుకొన్నాను ఇందుకుతోడు ఇంజనీరుగారి భార్య అని అచటి మన్నెనీమ అమాయక ప్రజలు నన్నెంతో ప్రేమగా గౌరవించేవారు వారి నిరాడంబరత, వేషభాషలు ఆటపాటలు నాకేంతో ఆనందాన్ని కలిగించాయి అలా నెలరోజులు గడచిపోయాయి ఎంతైనా బహ్మగీత తప్పించలేము పరిసరాల్లోని ప్రకృతి సౌందర్యంకన్నా కురూపంతో కూడుకున్న మానవకుళుక్షుత్తరాలు మానవతను విస్మరించి మానాలు వాడే ఎడ్డేవను నన్ను దహించాయి ఇంకెక్కడి శాంతి

"పుట్టుంటి వచ్చిన పుట్టింటి మమతలు మానవతగా వచ్చిన మాంగల్యశోభలు నాకు పరాలుకాదు కరువైన కర్కశపాలాలు, పంజాలోపడి బ్రతుకే నయమనుకున్నాను. అన్నివుండి అశాగినిగా అనాదిగావుండిపోయిన నా బ్రతుకు కొంనిర్వచనం

"మన్నస్సీమ....క్రొత్త ప్రాంతం .... రోమకాటు పైగామావారుస్థాన్పుల్లో వుండటంవల్ల ....ఎక్కడలేని ఒంటరితనం ....అచ్చటి ప్రజల ఆటపాటలు. ప్రకృతి సౌందర్య వాతావరణం రామరాను ఆకర్షించడం మానేశాయి కన్పించి పోతున్న నామనమును. గిజాన్ని తల పోసుకొంటూ బాధపడటమే మిగిలింది. మనోవ్యాధికోడు రక్షకయ వచ్చిన సంగతి మికు తెలిసిందే తర్వాతకొన్ని

(మిగతా 5వ పేజీలో)

విద్యా రంగంలో మణిపూర్ ప్రగతి

విద్యా విషయంలో మణిపూర్ అద్భుతమైన ప్రగతిని సాధించింది మణిపూర్ ప్రాంతపు వైశాల్యం 22,343 చదరపు కిలోమీటర్లు. జనాభా 7.8 లక్షలు. ఈరోజున మణిపూర్ ప్రజలలో సుమారు 30 3 మంది విద్యావంతులు వీరిలో 1 75 లక్షల మంది పురుషులు 0 63లక్షలమంది స్త్రీలు ఈప్రాంతంలో పురుషులలో సుమారుగా 45 1 మంది. స్త్రీలలో సూమారుగా 15.9 మంది విద్యావంతులై వున్నారు.

మణిపూర్ లో 1877 లో మిడిల్ స్కూల్ కొకదాన్ని తెరవటంతో ఈ ప్రాంతంలో ఆధునిక విద్యకు నాంది ప్రస్తావన జరిగింది. అయితే, ఈశతాబ్దారంభం వరకు ఈ విషయంలో పెద్ద అభివృద్ధి కనిపించలేదు. 1900 సంవత్సరం నాటికి ఈప్రాంతంలో 17 ప్రైయిమరీ స్కూళ్ళను మాత్రం ప్రారంభించారు కొత్తగా మిడిల్ స్కూల్ దేనినీ తెరవలేదు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో మిత్రదేశాల ప్రజలతోనూ సైనికసిబ్బందితోనూ

ఈవారం గ్రహబలం

21-3-1965 మొదలు 27-3-1965 వరకు

రచన:- డిఇవ్ స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి హైదరాబాద్ – 20.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

మీ ఆర్థిక పరిస్థితి క్రమక్రమాభివృద్ధి పొందటం మీరు చూడగలుగుతారు. కాని శాశ్వతంగా యీ విషయంలో కొన్ని యిబ్బందులు తప్పక పోవచ్చును. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో మీరు ఆశిస్తూన్న అనుకూలమైన మార్పులు తప్పక కలుగగలవు. కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ పాక్షికమైన విజయం మాత్రమే సూచింపబడుతున్నది. మీరు చేస్తున్న ప్రయత్నాలలో అటంకాలు తప్పక పోయినా మీరు పురోభివృద్ధిని పొందగలిగినైనా పాత్రపోషించగలుగుతున్నారనే సంతృప్తి మీలో తప్పక కలుగుతుంది. ఈ వారంలోని మొదటిరోజు, చివరిరోజు మీకు అన్ని విషయాలలోనూ అనుకూల ఫలితాలను యివ్వగలుగుతాయి. ఈ వారంలో మీకు తగినంత విశ్రాంతి లభించకపోవటంచేత కొన్ని కొన్ని విషయాలలో మీరు ఉదాసీనంగా ఉండవచ్చు. స్త్రీ పురుష సంబంధమైన విషయాలలో తొందరపడి వ్యవహరించడం మంచిది కాదు. మీ ఆరోగ్యం విషయంలోనూ మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలోనూ తగినంత శ్రద్ధ వహించటం అవసరమే అవుతుంది.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1, 2)

మీ వృత్తి, వ్యాపారాలలో తప్పక మీకు మంచి లాభాలు కలుగగల పావళాశాలున్నాయి. స్పెక్యులేషన్ కూడా మీకు తప్పక లాభదాయకంగానే ఉంటుంది కోర్టు విషయాలలోకూడా విజయం మీకే లభిస్తుంది. ఉద్యోగస్తులు ఉన్నతాధికారాలు పొంది పేరే ప్రదేశాలకు బదిలీ చేయబడటం జరగవచ్చు మీకి వారలలో ఏ ముఖ్య కార్యాలు తలపెట్టినా తప్పక విజయం పొందించగలుగుతారు. సమాజంలోని ఉన్నత స్థాయిగల వ్యక్తులతోనూ, ప్రభుత్వ మందలి పెద్ద అధికారులతోనూ మీకు పరిచయాలు ఏర్పడగల సావకాశం ఉంది. మీ ఆరోగ్యంలో ఏ విధమైన లోపము లేకుండటంవల్ల మీరు అన్ని విధాలా ముఖాన్ని పొందగలుగుతారు మీ కుటుంబ వాతావరణం ఈవారంలో చాలా సౌఖ్యదాయకంగా ఉంటుందనటంలో సందేహం లేదు, మీ బంధు మిత్రులు, మీ కుటుంబములోనివ్యక్తులు మీకు సంబంధించిన అన్ని విషయాలలోనూ తప్పక సహకరించి మిమ్మల్ని ఆనందింప చేయగలుగుతారు.

మిధునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

ప్రభుత్వ కార్యాలయాలలో మీకు సంబంధించిన బిల్లులు ఈ వారంలో మంజూరు చేయబడి మీకు ఆర్థిక విజయాన్నికల్గించగలవు. మీవృత్తివ్యాపార ఉద్యోగాలు త్వరితగతినివురోగమిస్తుంటాయనటంలో సందేహం లేదు. మీరు తలపెట్టిన ఏ కార్యక్రమాలకూ ఈ వారంలో విఘ్నం కలుగదనే చెప్పవచ్చును. స్పెక్యులేషన్‌లోనూ కోర్టుకు సంబంధించిన విషయాలలోను విజయం మీదే అవుతుంది. ఈ వారంలోని ఎక్కువ భాగం. మీరు మీ బంధు మిత్రులతో కలసి విందులలో వినోదాలలో పాల్గొంటూ హాయిగా కాలం గడిపివేయగలుగుతారు. మీ ఆరోగ్య పరిస్థితి చాలా సంతృప్తి నీయ గలుగుతుంది. కుటుంబానికి సంబంధించిన కొన్నిముఖ్య విషయాలలో మీకు, మీ బంధువులకూ మధ్య కొంతదిగా భేదాభిప్రాయాలుఏర్పడే మాచనలు కనబడుతున్నాయి. అయినప్పటికీ మీరు శాంతచిత్తంతో యితరులకు మీ అభిప్రాయాలను బోధపరచి వారి చేత మీ మార్గమే సరియైనదిఅని అనిపించుకొనగలుగుతారు. మీ కుటుంబ వాతావరణం మీకు అన్ని విధాలా ఉత్సాహాన్ని కల్గించేదిగానే ఉంటుంది

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలోని మొదటి మూడు రోజులలో మీరు తలపెట్టిన కార్యక్రమాలు సక్రమంగాసాగకపోయినా మీరు బాధపడవద్దు క్రమక్రమంగా పరిస్థితులు అనుకూలమై మీకు విజయాన్ని పొందించిపెట్టగలుగుతాయి. ఈవారంలో మీ చేతికి తగినంత డబ్బు అందుతున్నప్పటికీ దానికి పరిపడు ఖర్చులు ఎదురు చూస్తూ ఉండటంచేత మీరేమీ నిలువ చేసుకొనలేకపోవచ్చు కాని యీ విషయంలో మీకేవిధమైన అసంతృప్తి కలుగదని దృఢంగా చెప్పవచ్చును. పైపెచ్చు మీరు మీ వృత్తివ్యాపార ఉద్యోగాలలో క్రమక్రమాభివృద్ధిని పొందగలుగుతున్నారనే సంతృప్తికూడామీలో కలుగగలదు. స్థిరాస్తివ్యవహారాల వైపు మీరి వారంలో మీ దృష్టిని మరలించటం జరగవచ్చు. మీరు మీకుటుంబములోని వ్యక్తుల ఆరోగ్య విషయంలో తగినంత శ్రద్ధ వహించక తప్పదు. మీ ఆరోగ్యం సామాన్య సంతృప్తినీయ గలదు. మీ కుటుంబములోని వ్యక్తుల ఆరోగ్య విషయంలో తగినంత శ్రద్ధ వహించటం మంచిది కాదు. మీ ఆరోగ్యం విషయంలోనూ మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలోనూ తగినంత శ్రద్ధ వహించటం అవసరమే అవుతుంది.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1, 2)

మీ వృత్తి, వ్యాపారాలలో తప్పక మీకు మంచి లాభాలు కలుగగల పావళాశాలున్నాయి. స్పెక్యులేషన్ కూడా మీకు తప్పక లాభదాయకంగానే ఉంటుంది కోర్టు విషయాలలోకూడా విజయం మీకే లభిస్తుంది. ఉద్యోగస్తులు ఉన్నతాధికారాలు పొంది పేరే ప్రదేశాలకు బదిలీ చేయబడటం జరగవచ్చు మీకి వారలలో ఏ ముఖ్య కార్యాలు తలపెట్టినా తప్పక విజయం పొందించగలుగుతారు. సమాజంలోని ఉన్నత స్థాయిగల వ్యక్తులతోనూ, ప్రభుత్వ మందలి పెద్ద అధికారులతోనూ మీకు పరిచయాలు ఏర్పడగల సావకాశం ఉంది. మీ ఆరోగ్యంలో ఏ విధమైన లోపము లేకుండటంవల్ల మీరు అన్ని విధాలా ముఖాన్ని పొందగలుగుతారు మీ కుటుంబ వాతావరణం ఈవారంలో చాలా సౌఖ్యదాయకంగా ఉంటుందనటంలో సందేహం లేదు, మీ బంధు మిత్రులు, మీ కుటుంబములోనివ్యక్తులు మీకు సంబంధించిన అన్ని విషయాలలోనూ తప్పక సహకరించి మిమ్మల్ని ఆనందింప చేయగలుగుతారు.

మిధునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

ప్రభుత్వ కార్యాలయాలలో మీకు సంబంధించిన బిల్లులు ఈ వారంలో మంజూరు చేయబడి మీకు ఆర్థిక విజయాన్నికల్గించగలవు. మీవృత్తివ్యాపార ఉద్యోగాలు త్వరితగతినివురోగమిస్తుంటాయనటంలో సందేహం లేదు. మీరు తలపెట్టిన ఏ కార్యక్రమాలకూ ఈ వారంలో విఘ్నం కలుగదనే చెప్పవచ్చును. స్పెక్యులేషన్‌లోనూ కోర్టుకు సంబంధించిన విషయాలలోను విజయం మీదే అవుతుంది. ఈ వారంలోని ఎక్కువ భాగం. మీరు మీ బంధు మిత్రులతో కలసి విందులలో వినోదాలలో పాల్గొంటూ హాయిగా కాలం గడిపివేయగలుగుతారు. మీ ఆరోగ్య పరిస్థితి చాలా సంతృప్తి నీయ గలుగుతుంది. కుటుంబానికి సంబంధించిన కొన్నిముఖ్య విషయాలలో మీకు, మీ బంధువులకూ మధ్య కొంతదిగా భేదాభిప్రాయాలుఏర్పడే మాచనలు కనబడుతున్నాయి. అయినప్పటికీ మీరు శాంతచిత్తంతో యితరులకు మీ అభిప్రాయాలను బోధపరచి వారి చేత మీ మార్గమే సరియైనదిఅని అనిపించుకొనగలుగుతారు. మీ కుటుంబ వాతావరణం మీకు అన్ని విధాలా ఉత్సాహాన్ని కల్గించేదిగానే ఉంటుంది

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలోని మొదటి మూడు రోజులలో మీరు తలపెట్టిన కార్యక్రమాలు సక్రమంగాసాగకపోయినా మీరు బాధపడవద్దు క్రమక్రమంగా పరిస్థితులు అనుకూలమై మీకు విజయాన్ని పొందించిపెట్టగలుగుతాయి. ఈవారంలో మీ చేతికి తగినంత డబ్బు అందుతున్నప్పటికీ దానికి పరిపడు ఖర్చులు ఎదురు చూస్తూ ఉండటంచేత మీరేమీ నిలువ చేసుకొనలేకపోవచ్చు కాని యీ విషయంలో మీకేవిధమైన అసంతృప్తి కలుగదని దృఢంగా చెప్పవచ్చును. పైపెచ్చు మీరు మీ వృత్తివ్యాపార ఉద్యోగాలలో క్రమక్రమాభివృద్ధిని పొందగలుగుతున్నారనే సంతృప్తికూడామీలో కలుగగలదు. స్థిరాస్తివ్యవహారాల వైపు మీరి వారంలో మీ దృష్టిని మరలించటం జరగవచ్చు. మీరు మీకుటుంబములోని వ్యక్తుల ఆరోగ్య విషయంలో తగినంత శ్రద్ధ వహించక తప్పదు. మీ ఆరోగ్యం సామాన్య సంతృప్తినీయ గలదు. మీ కుటుంబములోని వ్యక్తుల ఆరోగ్య విషయంలో తగినంత శ్రద్ధ వహించటం అవసరమే అవుతుంది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

మీ పిల్లల ఆరోగ్యం విషయంలో మీరు తగినంత శ్రద్ధహించాల్సిఉంటుంది. మీ ఆరోగ్యంలోకూడా కొలదిగాలోపం కలుగగల సూచనలు కనబడుతున్నాయి మీ బంధుమిత్రులూ, మీ కుటుంబములోని వ్యక్తులూ మీరివారంలో ఎక్కువ సహాయ కారులు కాలేకపోవచ్చును. మీ కార్యాలయములోగాని యింటివద్దగాని అధికమైన బాధ్యతలకు నిర్వహించవలసి యుండటంచేత మీరు చాలా అలసిపోయినట్లు కనబడుతారు. ప్రభుత్వాధికారుల నుండి మీరు ఆపేక్షిస్తున్న సహాయం వెంటనే మీకు లభించకపోవచ్చును. ఆర్థిక విషయాలను గురించి మీరి వారంలో అంతగా బాధపడవలసిన అవసరం ఉండదు కాని యీ విషయంలో తగినంత అభివృద్ధి సాధించలేకపోటంచేత మీరు సంతృప్తిగా కాలం గడపటం జరుగకపోవచ్చును. మీకు ప్రభుత్వకార్యాలయాల నుండి లభించవలసినడబ్బువారాంతంలో మీకు అందగలుగుతుంది కోర్టు విషయాలు తగినంత అనుకూలతను కలించలేక పోయినా, స్పెక్యులేషన్‌వల్ల మీకు కొంత లాభం కలుగగల వీలున్నది.

కన్య

(ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1, 2)

కార్యక్రమాలైనా మీకు ఆర్థిక [illegible] గురించాక తప్పక పోవచ్చును అవసరాల నిమిత్తం మీరు మీ మిత్రులనుండి యితర పరిచయస్తులనుండి గాని ధనసహాయం పొందగోరటం జరుగవచ్చును. మీ [illegible] యియినికి డబ్బు అందటంవల్ల మీ కార్యక్రమాలలో విఘ్నాలు కలుగకుండా చేసుకొనగలుగుతారు. స్పెక్యులేషన్ లాభదాయకం కాజాలదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఏవో చిక్కులు తల ఎత్తుతూనే ఉండవచ్చు కాని వాటి వల్ల మీకు ప్రత్యేకమైన యిబ్బంది ఏమీకలుగదని చెప్పవచ్చును. కోర్టు విషయాలలో ఏ కొంతయినా అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఈ వారంలోని మొదటి మూడు రోజులూ మీకు కొన్ని విజయాలను సాధించి పెట్టగలుగుతాయి. కాని ప్రస్తుతం అంతగా అనుకూలపరిస్థితులు ఏర్పడని కారణం వల్ల మీరు కొన్ని ముఖ్య విషయాలను శాశ్వతాలికంగా కాయిదా చేయవలసిన అవసరం కలుగవచ్చును. ఏ విషయంలోనూ తొందరపడి వ్యవహరించకుండా మంచిదిగా ఉంటుంది. మీ ఆరోగ్యం విషయంలో తగినంత శ్రద్ధ తీసుకొనవలసిన అవసరంఉంది. మీ బంధువుల ప్రవర్తన సక్రమమైనదిగా లేకపోవటంచేత మీరు మీరు కొలదిగా చికాకుపడవలసి రావచ్చును. అయినా క్రమక్రమంగా అన్ని పరిస్థితులూ వాటియంతట అవే సర్దుబాటు కాగలవు.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

మీరు తలపెట్టిన కార్యక్రమాలన్నీ దాదాపుగా విజయవంతమే అగుతాయని చెప్పగల వీలున్నది. ఉన్నతాధికారాలలో ఉన్న ప్రభుత్వోద్యోగులు గాని, సమాజంలో మంచి పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులుగాని మీకు అనేక విధాల సహాయం చేయగలగటం, తద్వారా మీరు మీ ప్రయత్నాలలో విజయవంతులు కావటం జరుగవచ్చు. ఈవారంలో జరిగే అన్నిసంఘటనలూ, దాదాపుగా మీకు ఆశ్చర్యాన్ని కలిగించేవిగానే ఉంటాయని చెప్పవలసి ఉంది. ఆర్థిక విషయాలలో మీకేవిధమైన యిబ్బంది కలుగదు. పైపెచ్చు మీరు మీ వ్యాపారంద్వారాగాని, వృత్తి ద్వారాగాని, స్పెక్యులేషన్ ద్వారాగాని మంచిలాభాలను సంపాదించటం కూడా జరుగవచ్చును ఉద్యోగాలలో ఉన్నవారు ఉన్నతాధికారుల మెప్పులను పొందగలుగుతారు కోర్టు విషయాలు మీకు పూర్తి అనుకూలతను కల్గించకపోవచ్చును. కుటుంబ విషయాలలో శాశ్వతాలికంగా భేదాభిప్రాయాలు ఏర్పడగల సావకాశం ఉంది. అయినా వాటివల్ల మీరు మీమనశ్శాంతిని కోల్పోవలసిన అవసరం ఉండదు. మీ బంధు మిత్రులు మీకు అన్నివిధాలా సహకరించి మీ మనస్సుకు ఆనందాన్ని అందించగలుగుతారు.

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలోని మీ ఆర్థిక విషయాలలో కొంతయినా అభివృద్ధి కలుగుతుంది. ప్రస్తుతంలో, మీరు మీ వృత్తి రీత్యాగాని ఉద్యోగ రీత్యాగాని, వ్యాపారరీత్యాగాని, గొప్ప ప్రయోజనాన్నీ, సంతృప్తినీ పొందలేకపోవచ్చు కాని మీరు చేస్తున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాలనుయిస్తూ ఉండటంచేత మీరు ముందుముందు మంచి అభివృద్ధిని పొందించగలరనే నమ్మకం మీలో తప్పక ఏర్పడుతుంది. మీ ఉన్నతాధికారులు మీ తెలివితేటలకూ, మీ స్థిరబుద్ధికీ ముగ్ధులు కాగలుగుతారు. మీ దగ్గరి బంధువులలో ఒకరి ఆరోగ్యం కొంతదిగా లోపించి మీలో శాశ్వతాలికమైన ఆందోళనను కల్గించవచ్చు. మీరి వారంలో చిన్నపిల్లలకు సంబంధించిన కార్యకలాపాలపై ఎక్కువ ఆసక్తి చూపటం జరుగగలదు. మీ ఆరోగ్యం సామాన్యంగా సంతృప్తికరంగానే ఉంటుంది. స్పెక్యులేషన్ యీ వారంలో లాభదాయకం కాజాలదు మొత్తంమీద ఈవారంలో మీకు ఏవిషయంలోనూ ప్రత్యేకమైన విజయంగాని, అపజయంకాని, కలుగదని మాత్రమే చెప్పాల్సి ఉంది,

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీకు ఆర్థికంగా సహాయపడగల వ్యక్తులు మీకివారంలో పరిచయం కాబడటం జరుగగలదు. మీ వ్యాపారమూ, వృత్తి తగినంతగా పురోభివృద్ధిని పొందిస్తుంది. మీకు ఆర్థిక విజయాన్నికూడా సాధించిపెట్టగలుగుతాయి. ఉద్యోగాలలో నున్నవారు యితర ప్రదేశాలకు బదిలీ చేయబడటం జరుగగల వీలున్నది. కోర్టు విషయాలలో ప్రత్యేకమైన అనుకూలత ఏమీ ఏర్పడదు, కాని స్పెక్యులేషన్ విజయవంతమే కాగలదని చెప్పాల్సి ఉంది. ఈవారం మధ్యభాగంలో కొన్ని అనుకూలమైన సంఘటనలు జరగటంవల్ల మీ మనస్సు ఆనందోత్సాహాలు లభించగలుగుతాయి. మీకు యింతకాలమూ లాభదాయకంగా తోచని విషయాలకు స్వస్తిచెప్పి మీకు అభివృద్ధి సాధించగల విషయాలలో మాత్రమే మీరు శ్రద్ధవహించటం జరుగగలదు. మీ కుటుంబ వాతావరణం మీకు అన్ని విధాలా అనుకూలంగానే ఉంటుందని చెప్పగల వీలున్నది మీరు మీ బంధు మిత్రులతో కలసి విహార యాత్రగా కన్నడికైనా వెళ్ళటం తద్వారా ఆనందోత్సాహాలు పొందించటం జరుగవచ్చు

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం ధనిష్ఠ)

కొలది కాలంలోనే మీ ఆలోచనలు ఫలరూపం దాల్చగల వీలున్నది. ఈ వారంలోని మొదటి మూడు రోజులూ మీ మనస్సుకు సంతృప్తిని సాధించిపెట్టగలుగుతాయి. వారంమధ్యలో మీ ఆరోగ్యకొలదిగా లోపించగల లేదు సన్నని సోమ, మంగళ వారాలలో [illegible] పని అలసటగా మీ చేతికి తగినంత మొత్తంలో డబ్బు ఉండగల వీలున్నది. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు నిరాటంకంగా పురోగమిస్తూండగల దనటంలో సందేహంలేదు. మీ కుటుంబావసరాల నిమిత్తంగాను మీ వ్యాపార నిమిత్తంగాని కొన్ని విలువైన వస్తువులు కొనుగోలు చేయబడటం జరుగవచ్చును కోర్టువిషయాలూ, స్పెక్యులేషన్ మీకు విజయాన్నే సాధించిపెట్టగలవు వారమధ్యంలో మీ కుటుంబములోని వ్యక్తులు మీ మనస్సుకు బాధకలిగించేట్లుగా ప్రవర్తించటం. ఎలాగో మీరు వాటిని సమర్థించుకొని కుటుంబంలో కలతలు ఏర్పడకుండా జాగ్రత్త పడటం జరుగగలవు మీకు సంబంధించిన అన్ని విషయాలలోనూ మీబంధు మిత్రులు మీకు సహాయపడ గలుగుతారు! మీ ఉద్యోగ విషయంలో మీరు ఎదురు చూస్తున్న మార్పులు మీ అంచనాల ప్రకారమే జరుగ గలవు.

కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీకు కళలలలోగాని సాహిత్యంలోగాని మంచి అభిరుచి ఉండినట్లయితే తద్వారా మీరు సమాజంలోని ఉన్నత వ్యక్తుల మెప్పులను పొందగలవీలున్నది మీరు తలపెట్టిన కార్యకలాపాలన్నీ దాదాపుగా విజయవంతమవుతూ మీమనస్సునకు ఆనందాన్ని చేకూర్చ గలుగుతాయి. మీ వృత్తి వ్యాపార రీత్యా స్పెక్యులేషన్ రీత్యా మీరివారంలో అధికమైన ధనలాభాలను సాధించగల అవకాశం లేక పోలేదు. ఉద్యోగాలలో నున్నవారు తమ ఉన్నతాధికారుల మెప్పులను పొంది అనేక విధాల లాభం పొందగల వీలున్నది మీ ఆర్థిక పరిస్థితి మీకి వారంలో తప్పక సంతృప్తినీయ గలదిగా ఉంటుంది. మీ కుటుంబ వాతావరణం మీకెంతో ఉత్సాహ జనకంగా ఉంటూ మిమ్ములను ఆనందింప చేయగలదు. మీ బంధుమిత్రులు మీ యింటికి అతిథులుగా రావటం, వారిని తగినరీతిలో మీరు గౌరవించి వారి ప్రశంసలను పొందటం జరగగలదు. కోర్టునకు సంబంధించిన విషయాలలో కూడా విజయమే సూచింపబడుతోంది. మీ రివారంలో కొన్ని విలువైన వస్తువులను కొనుగోలుచేయటం జరుగవచ్చు.

మీనం

పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర రేవతి)

తలవని తలంపుగా కొన్ని ముఖ్యవిషయాలలో మీకు వ్యతిరేకమైన వాతావరణం ఏర్పడి మీ మనస్సులో భయాందోళనలను కల్గించవచ్చు సౌఖ్యమైనంత వరకూ ఈ వారంలోని మొదటి భాగంలో మీరేవిషయంలోనూ తొందరపడకుండా వ్యవహరించటం అవసరం. పరిస్థితులు ఎంతవ్యతిరేకంగా కనబడినా మీరు చపలులు కావలసిన అవసరంలేదు మీకేవిధమైన అమర్యాదా జరుగదని దృఢంగామనస్సులోనమ్మి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగండి. ఆర్థిక విషయాలు మీకివారంలో మనస్సంతృప్తిని కల్గించేవిగా ఉండకపోవచ్చు. కాని మీ బంధుమిత్రులు మీకు తప్పక సహాయపడుతూ ఉండటంచేత మీకి విషయంలోయిబ్బందిపడకుండ తప్పించుకొనగలుగుతారు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో తప్పనివరిగా కొన్నిచిక్కు పరిస్థితులు ఏర్పడి మీ మనస్సును కలవర పరుచవచ్చు. స్పెక్యులేషన్ వైపునకు మనస్సును పోనీయటం ఏ మాత్రమూ శుభదాయకం కాజాలదు మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపం కలుగకుండా జాగ్రత్త పడటం అవసరం.

మీ ప్రశ్నకు జవాబు

1 ఎమ్ వి. ఎమ్,ప్రసాదరావు హైదరాబాదు:- ఈసంవత్సరమే
2. బి.మహానంద, మల్యాల:-ఆగస్టులో కావచ్చును.
3 ఎమ్ ఎమ్. మొహమ్మద్ రెడ్డి కరీంనగర్:- ప్యాసుమాత్రం కాగలదు.
4. వి వారాయణ, మల్యాల;-కలదు వచ్చే సంవత్సరం.
5 ఎల్లయ్య, చెర్ల చూతుర్కారు - ఈ సంవత్సరం అన్నివిధాలా అనుకూలమే
6. డి పాండురంగవిఠల్, నిర్మల్:- గవర్నమెంటు ఉద్యోగమునకుపొవ కాశమున్నది
7. కె. అంబుజ, పత్తికొండ:- వచ్చే సంవత్సరం.
8. నక్క రాజయ్య రామాయంపేట:- కాలేజి చదువు వరకు
9 డి. తిపన్ న బ్యాల.- కష్టంమీద ప్యాసుఅవుతారు.
10. వి. రాజయ్య, కొప్పదండి:- అవుతారు
11 ఎ సత్యనారాయణ మూర్తి. కర్నూలు - ప్రేమ పెళ్ళిలో పడకండి
12. పై. ఎ. శ్రీనివాసరావు. హైదరాబాద్:- మీ ప్రేమ ఫలించదానికి మూడవ పారికూడ తప్పటం అవసమేమో!
13. నా. యాదగిరి. హైదరాబాద్:- కుదురుతుంది
14. వై రాజేశం, కామారెడ్డి:- దొరకగల వీలున్నది.
15. మాంశాలిస్వామి, హైదరాబాద్:- వచ్చే సంవత్సరం.
16 ఎ. నాగభూషణం, హైదరాబాద్:- ఈ సంవత్సరమే.
17. గ. అంజనేయగౌడు. హైదరాబాద్:- స్యాసుమాత్రం కాగలదు
18. రా. మోహనరావు, సికింద్రాబాద్:- 1968 వరకు.
19. ఎ. నీరయ్య. హైదరాబాద్:- ఈ సంవత్సరమే అరుగవచ్చును.
20. బి మాణిక్యరావు. రామాయంపేట:- బి, ఎ. వరకు.
21. చ. సుబ్బారావు హైదరాబాద్:- వస్తుంది.
22. కె. వె ల. నరశింహారావు. హైదరాబాద్:- జూలైలో.
23 మురళి, మహబూబ్ నగర్:- దొరకుసు.
24. ఎ. విఠల్ రెడ్డి, మాసాయిపేట:- అనుకూలమే.
25. పి.అంజిరెడ్డి మాసాయిపేట:-చేయగలను.
26, పి. నరశింహారెడ్డి మాసాయిపేట 1967 లో
27 కె. వీరేశలింగం, మాసాయిపేట:- స్కూలు చదువు పూర్తియగును.
28. ది పి ర మ్మ. మాసాయిపేట:- 1967లో
29. కె. వెంకటయ్య మాసాయిపేట:- నడుస్తుంది
30. ఎ సత్యపాల్. మాసాయిపేట:- 1967 లో
31. ఎమ్. ఆత్మారాం నిజామాబాద్:- వచ్చే సంవత్సరం.
32 ఎస్. రాజారెడ్డి. నిజామాబాద్:- వచ్చే సంవత్సరం.

కూపను

పేరు	....	....	....	....
జననస్థలము, సమయము. తేదీ	....	....	....	....
ప్రశ్న వ్రాయుచున్న	....	....	....	....
సమయము. తేదీ	....	....	....	....
ప్రస్తుతపు వృత్తి, మరియు	....	....	....	....
చిరునామా	....	....	....	....
ప్రశ్న	....	....	....	....

(మీ జాతక చక్రము ఉన్నయెడల జతో జతపరచండి)

ఎగుమతుల అభివృద్ధికి చర్యలు

ద్వేశంలో ఆర్థికాభివృద్ధి భారీ ఎత్తున కొనసాగటంతో, ఎగుమతి వ్యాపార ప్రాముఖ్యం పెరిగింది: పంచవర్షప్రణాళికల కింద క్రొత్త క్రొత్త పారిశ్రామిక ప్రాజెక్టులను యేర్పాటు చేయటంతో వాటికి పెద్దపెట్టున భారీ పరికరాలను యితర వస్తువులూ దిగుమతి చేసుకోవలసిన అవసరం యేర్పడింది. దీనితో విదేశమారక ద్రవ్య అవసరత పెరిగింది. ఇందువలన దేశంలో విదేశీ మారక ద్రవ్యపు వనరులలో ఖర్చు పెరిగిపోతోంది.

ఈ పరికరాలనూ, వస్తువులనూ ఈ దేశంలోనే తయారు చేసుకోగలిగేటంత వరకూ తుకొరత తప్పక పెరగ గలదు గూడాను. విదేశమారక ద్రవ్యపు వనరుల విషయంలో యేర్పడిన ఈ క్లిష్ట పరిస్థితి యెదుర్కొనటానికి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదికంగా ఆర్జించ కలిగేందుకుగాను ప్రభుత్వం పేర్కొన్న చర్యలను తీసుకున్నది. ఎగుమతి చేయటానికి వీలైన వస్తువులను తయారుచేసే ఉత్పత్తి దారులకు ఆర్థికంగా సహాయం చేయటం ద్వారానూ వస్తు లూ రవాణా మొదలైన వాటి విషయాలలో తగు సౌకర్యాలు కలిగించటం ద్వారానూ భారతీయ వస్తువుల ఎగుమతులను పెంచటానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలలో వీటిని ప్రధానమైనవిగా పరిగణించవచ్చును.

ఎగుమతులను పెంచే విషయంలో శాస్త్రీయపద్ధతులలో తీవ్రంగా కృషి చేయటానికొసం. మునూరు ఒక యేడాది కిందట అంటే 1964 ఏప్రిల్‌లో, భారత విదేశ వ్యాపార సంస్థ నొకదాన్ని యేర్పాటు చేశారు. పరిశ్రమలలో పరిపాలనా విధులను నిర్వహించే వారికి శిక్షణ యిచ్చే విషయంలోనూ ఎగుమతుల పరిశ్రమకు సంబంధించిన సమస్య మార్కెటింగ్ విషయాలలో పరిశోధనలు జరపటంలోనూ కీలక పాత్ర వహించింది. ఈ కోర్సు యిప్పుడు ఢిల్లీలో జరుగుతున్నది. ఈమూరు శిక్షణ కార్యక్రమం 1966 మార్చి-ఏప్రిల్‌లో ప్రారంభమౌతుంది. దీనిలో ఎగుమతులకు సంబంధించిన ఆర్థిక విషయాలు విదేశ వ్యాపారానికి సంబంధించిన న్యాయశాస్త్ర విషయాలలో శిక్షణ యిస్తారు,

ఈ సంస్థ నిర్వహించేవిధులలోకూడా కార్యక్రమంలో. భాషా శిక్షణ జూనియర్ పరిపాలనాధికారులకు ప్రాథమిక శిక్షణ. అంతర్జాతీయ వాణిజ్యాన్ని గురించిన ప్రత్యేక కాంశాలలో కొద్ది కాలం శిక్షణ మొదలైనవిచేరి ఉంటాయి

సదస్సులు

ఎగుమతుల అభివృద్ధికై శాస్త్రీయ పద్ధతిలో పథకాన్ని యేర్పాటు చేసుకోవాలంటే, పేర్కొన వస్తువుల ఎగుమతులకు సంబంధించిన సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకోవటం చాలా అవసరం. అందుచేత భారత విదేశ వ్యాపారసంస్థ కింద కేడు ఏడు సదస్సులను యేర్పాటు చేసింది ఈ సదస్సులలో పాల్గొనటానికి ఉత్పత్తి దారులనూ, ఎగుమతి వ్యాపారులనూ, ప్రభుత్వ డిపార్టు మెంటులు ఎగుమతి వ్యాపారానికి సంబంధించిన సంస్థలు సంఘాలవారినీ ఆహ్వానించారు. ఈ చర్చలు అనేక విధాలు ఉపయోగపడినవి వీరు చేసిన సిఫారుసులను పరిశీలిస్తున్నారు. ఎగుమతి వ్యాపారాలకు సంబంధించిన సమస్యలను చర్చించటానికి ఈ సంస్థ ఈ సదస్సులను యింకా ఎక్కువగా యేర్పాటు చేస్తుంది,

పరిశోధనలు

విదేశ వ్యాపార సంస్థ అనేక అంశాలను గురించి పరిశోధనలు జరుపుతున్నది ఎగుమతి వ్యాపారం పెంపుదలకు కృషి చేసే పరి సమితులు విషయంలోనూ వస్తువులకు సంబంధించిన వ్యవహారాలలో కృషిచేసే రెండు బోర్డులు (కమొడిటీ బోర్డులు) ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఒక దాని విషయంలోనూ మార్కెట్‌ను గురించి సర్వేలను నిర్వహించటానికి ఈ సంస్థ పథకాలను తయారుచేసింది ఈ పథకాల ప్రకారం 1964 65 నుంచి 1966-67 లోగా 37 దేశాలలో 24 మార్కెట్లను పర్యేక్షిస్తారు. విదేశ మార్కెట్ల లక్షణాలనూ, అవసరాలనూ మొదలైన వాటిని నిర్ణయించటమే ఈ సర్వేల లక్ష్యం. వీటివలన ప్రభుత్వంలో పేర్కొన మార్కెట్లకు ఏ ఏ వస్తువులు ప్రస్తుతం ఎంత అవసరమైనున్నదీ, ముందు ముందు ఎంత అవసరమవుతుందీ నిర్ణయించ వీలౌతుంది. ఈ కారణ విదేశ వ్యాపార సంస్థ, ఎగుమతి వ్యాపారం పెంపుదలకు కృషిచేసే పరిసమితులలోనూ. ఎగుమతి వ్యాపారానికి సంబంధించిన యితర సంస్థలలోనూ పరిశోధనా కేంద్రాలను యేర్పాటు చేయాలని తలంచింది

విదేశాలలో అందుబాటులోవున్న మార్కెట్లను గురించి సమగ్రజ్ఞానాన్ని సమకూర్చ గలందులకు ఈ సంస్థ 12 మార్కెట్ సర్వేలను తయారుచేసింది.

ప్రత్యేక సౌకర్యాలు

కారతీయ వస్తువుల ఎగుమతులను ప్రోత్సహించటానికి భారత ప్రభుత్వం ఉత్పత్తిదారులకూ ఈ దేశంలో తయారైన వస్తువులను ఎగుమతిచేసే ఎగుమతి వ్యాపారులకూ వివిధ రకాలైన సౌకర్యాలను కలుగచేసింది. రైల్వేలలో రవాణా సౌకర్యాలు తగినంతగా లేవని ఎగుమతి వ్యాపారులు ఫిర్యాదుచేయగా ఈ యిబ్బందులను తొలగించటానికి ప్రభుత్వం వేంటనే చర్యలు తీసుకుంది. ఎగుమతిచేసే వస్తువులకు రైల్వే వ్యాగన్లను కేటాయించటానికి యిప్పుడు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. ఎగుమతి చేయటానికి ఉద్దేశించిన సరుకుల వ్యాగన్లను ఏసీషన్‌లోనూ 15 రోజులకు మించి వుంచరాదనీ, అన్నిటికన్నా అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే వాటిని తరలించాలనీ రైల్వేలన్నింటినీ ఆదేశించింది.

వస్తువుల రవాణావిషయంలో రవాణా ఖర్చులు పధానమైనవి. అందుచేత వేర్పేరు వస్తువులను రైళ్ళలో రవాణా చేయటానికి అయ్యే ఖర్చులను గురించి పరిశీలనలు జరుపుతున్నారు. ఎగుమతి వ్యాపారులు వస్తువుల ధరలను తగ్గించి విద